
టి జి ఫేం సిరీస్

(నిర్దిష్ట వర్గాలకు ఆర్థిక అవగాహన సందేశాలు)






# స్వయంసహాయక సంఘాలకు

## ఆర్థిక అక్షరాస్యత

ఆర్థిక సంఘటితము మరియు వికాస విభాగము

భారతీయ రిజర్వ్ బ్యాంక్

| సందేశం1 |
| --- |
| స్వయంసహాయక సంఘాల పొదుపు ఖాతాలకు 'మీ వినియోగదారుని తెలుసుకోండి' (కే వై సి, KYC) నిబంధనలు |

| సందేశం 2 |
| --- |
| మార్జిన్ మరియు సెక్యూరిటీ నిబంధనలు |

| సందేశం 3 |
| --- |
| స్వచ్ఛంద పొదుపు |

| సందేశం 4 |
| --- |
| స్వయంసహాయక సంఘాలకు యోగ్యమైన సూత్రాలు – భాగం-I |

| సందేశం 5 |
| --- |
| స్వయంసహాయక సంఘాలకు యోగ్యమైన సూత్రాలు – భాగం-II |



## స్వయంసహాయక సంఘాలకు ఆర్థిక అక్షరాస్యత




## సందేశం 1: స్వయంసహాయక సంఘాల పొదుపు ఖాతాలకు, మీ వినియోగదారుని తెలుసుకోండి (కె వై సి, KYC) నిబంధనలు

పొదుపు మరియు రుణ వ్యవహారాలు నిర్వహించుటకు మీరు 10–20 మంది వ్యక్తులతో ఒక స్వయంసహాయక సంఘం ఏర్పరచి, దానికొరకు ఒక పొదుపు ఖాతా తెరవాలని అనుకొంటున్నారు.

**స్వయంసహాయక సంఘాలు**

**సంఘంగా ఏర్పడటానికి కారణం: సంఘానికి, పొదుపు మరియు రుణ సౌకర్యాలకొరకు**




కార్య నిర్వాహకులు

**ఖాతా తెరచుటకు చేయవలసిన ప్రక్రియ**



అందరు కార్యనిర్వాహకుల కె వై సి

స్వయంసహాయక సంఘం తరపున ఖాతా తెరుచుటకు కార్య నిర్వాహకులను అనుమతిస్తూ, తీర్మానం


అందరు సభ్యుల కె వై సి, అవసరం లేదు

పొదుపు ఖాతా తెరచుటకు, స్వయంసహాయక సంఘంలోని సభ్యులందరి కె వై సి ధృవీకరణ అవసరంలేదని తెలుసుకోండి. కార్య నిర్వాహక వర్గం యొక్క కె వై సి ధృవీకరణ సరిపోతుంది. అయితే, కార్య నిర్వాహక వర్గాన్ని, ఖాతా తెరచుటకు స్వయం సహాయక సంఘం అనుమతించినట్లు, తీర్మానము సమర్పించవలెను.

## సందేశం 2: మార్జిన్ మరియు సెక్యూరిటీ నిబంధనలు



నగదు



బ్యాంకులో నిల్వ



నిధి



సభ్యులకు జారీచేసిన రుణాలు

రుణ మొత్తం = నిధికి 1-4 రెట్లు.
నిధి రూ. 10, 000 అయితే, రుణం రూ. 10, 000 నుండి రూ. 40, 000 వరకు

బ్యాంకు, మీ స్వయంసహాయక సంఘం యొక్క నిధి ఆధారంగా, రుణం మంజూరు చేస్తుంది. మీ నిధి రూ. 10,000 (నగదు + పొదుపు ఖాతాలో నిల్వ + సభ్యులకు జారీ చేసిన రుణం) ఉన్నట్లయితే, రుణ మొత్తం రూ. 10,000 నుండి రూ. 40, 000 వరకు ఉండవచ్చు.

**స్వయంసహాయక సంఘాలు, రుణంకొరకు ఏ తాకట్టు పెట్టనవసరంలేదు**


ఈ క్రింది షరతులు నెరవేరితే, నిధికి నాలుగురెట్లకు మించి రుణం పొందడం సాధ్యమవుతుంది.

- → ఎన్నో సంవత్సరాలనుండి స్వయం సహాయక సంఘం
- → విజయవంతంగా పనిచేయుట
- → పూర్వపు రుణాలు సకాలంలో చెల్లించియుండుట
- → రుణ సౌకర్యాన్ని బాధ్యతాయుతంగా వినియోగించుకొనుట

## సందేశం 3: స్వచ్ఛంద పొదుపు

స్వయంసహాయక సంఘ సభ్యునిగా, సాధారణంగా, మీరు వార /పక్ష/నెలవారీ సమావేశాలలో, కొంత నిర్ణీత మొత్తం, పొదుపుకొరకు తప్పనిసరిగా ఇస్తారు. కొంతకాలానికి, మీ సంపాదన / పొదుపు సామర్థ్యం బాగాపెరిగి, అవి ఇతర సభ్యులకన్న అధికంగా ఉండవచ్చు. నిర్ణీత మొత్తానికి మించి, మీరు స్వచ్ఛందంగా మిగతా సభ్యులకన్న ఎక్కువ పొదుపుచేయవచ్చు.

ఒక సభ్యుడు రెండు విధాలుగా పొదుపుచేయవచ్చు – ఒకటి సంఘం నిర్ణయించిన మొత్తం, రెండు స్వచ్ఛందంగా పొదుపుచేసే మొత్తం.




మీ మునుముందు అవసరాలకు, మీరు వ్యక్తిగతంగా ఖాతా తెరవవచ్చు /ప్రస్తుతపు ప్రాథమిక పొదుపు ఖాతాలో ఈసొమ్మువేసి పునరుద్ధరించవచ్చు. లేదా, మిగిలిన మొత్తం, (సంఘం నిర్ణయించిన నిర్ణీత మొత్తంకన్న అదనంగా) సంఘంలోనే ఉంచి, స్వచ్ఛందంగా పొదుపుచేయవచ్చు. స్వచ్ఛంద పొదుపును ప్రత్యేకంగా లెక్కించడానికి, తగిన విధానం, సంఘానికి కలదని, రూఢిపరచుకోవలెను.

స్వచ్ఛంద పొదుపు రెండువిధాలుగా పరిగణించవచ్చు:

1) సంఘంయొక్క నిధిలో భాగంగా కాకుండా

2) నిధిలో భాగంగా, సంఘ సభ్యులకు వినియోగించుటకొరకు

రెండవ విధానంలో, స్వచ్ఛంద పొదుపు మొత్తం, సంఘానికి రుణం జారీచేయుటకు లెక్కించబడుతుంది. అందువల్ల బ్యాంకునుండి అధిక రుణం అందుతుంది. సభ్యులు స్వచ్ఛందంగా పొదుపు చేసిన నిష్పత్తిలో వారికి వడ్డీ రాబడి / డివిడెండ్ చెల్లించే నిర్ణయం, సభ్యులందరూ కలిసి తీసుకోవలెను.

## సందేశం 4: స్వయంసహాయక సంఘాలకు యోగ్యమైన సూత్రాలు-భాగం-1



### నిర్ణీతకాల సమావేశాలు

సమావేశాలు, ఏ నిర్ణీతకాలానికి జరపవలెనో, సభ్యులు నిర్ణయిస్తారు. ఈ సమావేశాలు వారానికొకసారి నిర్వహించుట మంచిది. సభ్యుల సౌకర్యానుసారం, పక్షానికి /నెలకు ఒకసారికూడా జరపవచ్చు.

**క్రమబద్ధమైన సమావేశాలు / హాజరు:** క్రమబద్ధమైన సమావేశాలు, వాటిలో అందరూ పాల్గొనడం, స్వయం సహాయక సంఘాలు పటిష్ఠం / సమర్థవంతం కావడానికి దోహదం చేస్తాయి. సమావేశాలు సక్రమంగా నిర్వహించుట, వాటిలో అందరూ పాల్గొనుట ఎంత ముఖ్యమో, సభ్యులకు నొక్కిచెప్పవలెను. ఈ సమావేశాలు, సభ్యులను చేరువచేసి, పరస్పర సమస్యలు పంచుకోవడానికి సహాయపడతాయి.

సమావేశాల్లో అందరు సభ్యులు పాల్గొనడం ద్వారా, సంఘం పటిష్ఠమై, అందరి ప్రయోజనాలకు కృషి చేయుటకు, సహాయపడుతుంది.



### నిర్ణీతకాల పొదుపు

సభ్యులు, వారానికి / లేక నిర్ణీత కాలానికి, ఎంత పొదుపుచేయవలెనో, సంఘంయొక్క సభ్యులు అతిబాద నిచ్చాల చెల్లింపు సామర్థ్య చట్టం నిర్ణయిస్తారు.

ధృడమైన ఉమ్మడి నిధి ఏర్పడుటకు, పొదుపు చాలా ముఖ్యం. (లాభం: ఉమ్మడి నిధి పరిపుష్టంగా ఉన్నప్పుడు, సభ్యులు వారి అవసరాలకు అప్పులవాళ్ళను ఆశ్రయించకుండా, నిధినుండి సొమ్ము తీసుకోవచ్చును. నిధులు హెచ్చుగా ఉంటే, దాని ఆధారంగా బ్యాంకునుండి, అధిక రుణం పొందవచ్చు)



## అంతర్గత రుణాలు

పొదుపుద్వారా తగినంత సొమ్ము కూడబెట్టిన సంఘాలు, (ఉదా: మూడు నుండి ఆరు నెలల కాలం) సభ్యులు పొదుపు చేసిన మొత్తం హామీగా, వినియోగ అవసరాలకు / అదనపు ఆదాయం సంపాదించుటకు పెట్టుబడికొరకు, రుణం ఈయవచ్చు.

- సభ్యుల అవసరాల ప్రాధాన్యత ఆధారంగా ఈ రుణాలు ఈయవచ్చు.
- ఉమ్మడి నిధి నిర్వహించడం వల్ల సభ్యుల పరస్పర ఆర్థిక అవసరాలు నెరవేరడమేగాక, ఆర్థిక నిర్వహణలో, వారు నైపుణ్యం సంపాదిస్తారు.
- సభ్యులకు రుణం కల్పించిన అనుభవంతో, వడ్డీరేట్లు నిర్ణయించుట, రుణ కాలపరిమితులు నిర్ణయించుట, రుణాల వసూలు మొదలైన విషయాలలో పరిజ్ఞానం మెరుగవుతుంది.
- రుణంయొక్క వినియోగం, రుణ మొత్తం, వడ్డీరేట్, తిరిగిచెల్లించే కాలక్రమం మొ. వి., సభ్యులు నిర్ణయిస్తారు.

## సందేశం 5: స్వయంసహాయక సంఘాలకు యోగ్యమైన సూత్రాలు – భాగం II



### సకాలంలో తిరిగిచెల్లింపులు

రుణాలు ఇవ్వడం, తీసుకోవడం ముఖ్యంగా, నమ్మకంమీద, వ్యక్తియొక్క ఆర్థిక స్తోమత మీద ఆధారపడి ఉంటుంది. వాయిదాలు సకాలంలో తిరిగి చెల్లించడం, రుణగ్రహీత బాధ్యత. వాయిదాలు ఆలస్యంగా చెల్లించడంవలన ఎక్కువ వడ్డీ చెల్లించవలసివస్తుంది. ఇంతేగాక పరపతి చరిత్ర దిగజారి, పరపతి మూల్యాంకనం (క్రెడిట్ స్కోర్, credit score) తగ్గడం కారణంగా, భవిష్యత్తులో రుణం పొందడం కష్టమవుతుంది.

### వ్యక్తిగత సభ్యుల క్రెడిట్ స్కోర్

క్రెడిట్ స్కోర్ అనగా, పరపతి సమాచార సంస్థలు (Credit Information Companies), గణాంకాలద్వారా ఒక వ్యక్తి ఆర్థిక స్తోమతు లెక్కించగా వచ్చిన సంఖ్య. దీని ఆధారంగా, బ్యాంకులు, ఒక వ్యక్తి రుణంతిరిగి చెల్లించగలడా / లేదా అంచనావేస్తారు. క్రెడిట్ స్కోర్, పరపతి చరిత్రమీద ఆధారపడి ఉంటుంది. ఈ సంఖ్య 300–900 మధ్యలో ఉంటుంది. సంఖ్య ఎంత హెచ్చుగా ఉంటే, వారి ఆర్థిక స్తోమతు అంత చక్కగా ఉన్నట్లు భావించాలి.



## ఖాతా వ్రాయుట (బుక్‌కీపింగ్, Bookkeeping)

స్వయంసహాయక సంఘాలలో, అన్ని ఆర్థిక / ఆర్థికేతర లావాదేవీలు, పారదర్శకంగా ఉన్నప్పుడు, సభ్యులలో నమ్మకం, విశ్వాసం, ధైర్యం పెరుగుతుంది. ఖాతా పుస్తకాలు, సభ్యుల నమోదు చిట్టా, మినిట్స్ బుక్, హాజరు పట్టీ, నగదు ఖాతా మొ. వి. నిర్వహిస్తూ, లావాదేవీలు సక్రమంగా నమోదుచేయవలెను.

**ప్రయోజనాలు:**

1. సంఘం తీసుకొన్న నిర్ణయాలు సభ్యులందరికీ తెలుస్తాయి. భవిష్యత్తులో మంచి నిర్ణయాలు తీసుకోగలుగుతారు.
2. ఖాతా వ్రాయడం వల్ల, సంఘం యొక్క ఆర్థిక స్థితి (సభ్యులు చేసిన పొదుపు, రుణాలు, హాజరు, సంఘం యొక్క నిధి, తిరిగిచెల్లింపు శాతం మొదలైన విషయాలు) అంచనా వేయవచ్చు.
3. సభ్యులలో సఖ్యత, నమ్మకం పెరుగుతుంది.
4. సంఘం యొక్క ఆర్థిక స్థితి మెరుగయి, సంస్థ అభివృద్ధి చెందుతుంది.
5. సంఘం, వారి పనితీరు పర్యవేక్షించవచ్చు.
6. బుక్‌కీపింగ్ బాగున్నచో, బయటి నిధులు (బ్యాంకు / ఇతర సంస్థలనుండి రుణాలు) సులభంగా పొందవచ్చు.
7. చక్కని బుక్‌కీపింగ్‌వల్ల, ఆర్థిక లావాదేవీలలో పారదర్శకత పెరిగి సంఘం పటిష్ఠం / సుస్థిరం కావడానికి దోహదమవుతుంది.
8. ప్రజా సంస్థలలో సంఘంయొక్క గుర్తింపు పెరుగుతుంది.
9. బుక్‌కీపింగ్ ద్వారా, సంఘం యొక్క పనితీరు అంచనా వేయవచ్చు.

## వ్యాపార వ్యవస్థాపకులకు ఆర్థిక అక్షరాస్యత

**భారతీయ రిజర్వ్ బ్యాంక్**

**నిర్దిష్ట వర్గాలకు ఆర్థిక అక్షరాస్యత పాఠ్యాంశాలు**

మీడియం-టర్మ్ పాత్ ఆన్ ఫైనాన్షియల్ లిటరసీపై ఏర్పాటు చేసిన కమిటీ (అధ్యక్షులు శ్రీ దీపక్ మొహంతి, ఎక్జిక్యూటివ్ డైరెక్టర్, భారతీయ రిజర్వ్ బ్యాంక్), విభిన్న వర్గాలవారి అవసరాలు వేరుగా ఉంటాయిగనుక, అందరికీ ఒకే పాఠ్యాంశాలు సరిపోవని, అందువల్ల విషయాన్ని వారివారి అవసరాలకు అనుగుణంగా రూపొందించాలని సిఫారసు చేసింది.

ఆర్థిక సంఘటితము మరియు వికాస విభాగం, భారతీయ రిజర్వ్ బ్యాంక్, ఐదు నిర్దిష్ట వర్గాలకొరకు – వ్యవసాయదారులు, చిన్న వ్యాపారవేత్తలు, పాఠశాల విద్యార్థులు, స్వయం సహాయక సంఘాలు (SHGs), మరియు వయోవృద్ధుల కొరకు విభిన్న పాఠ్యాంశాలను రూపొందించినది. ఈ పుస్తకం వాటిలో ఒకటి.

**పూచీ నిరాకరణ (Disclaimer)**

ఈ పుస్తకంలో విషయాలు ఆర్థిక అక్షరాస్యత పొందుటకు, బోధించుటకు ఉద్దేశించబడ్డాయి. ఏ ప్రత్యేకమైన ఆర్థిక ఉత్పత్తులు / సేవలగురించి పాఠకుల నిర్ణయాలను ప్రభావితం చేయడం దీని ఉద్దేశం కాదు.

**కాపీ రైట్ (Copyright)**

మొదటి ముద్రణ -- ఏప్రిల్ 2018

మూలం తెలుపుతూ, ప్రతికృతి చేయుట అనుమతించబడినది.

**రచన మరియు ప్రచురణ (Written and Published by)**

ఆర్థిక సంఘటితము మరియు వికాస విభాగము

భారతీయ రిజర్వ్ బ్యాంక్

10 వ అంతస్తు, కేంద్రీయ కార్యాలయ భవనము

షహీద్ భగత్ సింగ్ మార్గ్, ఫోర్ట్

ముంబై

**కృతజ్ఞతలు (Acknowledgements)**

రూపకల్పన: కౌశిక్ రామచంద్రన్

ఆర్థిక సంఘటితము మరియు వికాస విభాగము

**భారతీయ రిజర్వ్ బ్యాంక్**

10 వ అంతస్తు, కేంద్రీయ కార్యాలయ భవనము
ముంబై 400001, ఇండియా